గణపతి లడ్డూలకు యమ క్రేజ్

అల్కాపూర్‌లో జీఎం పార్కులో స్థానికుడు రాములు రూ.6 లక్షల 1000లకు కొనుగోలు చేశారు. – బండ్లగూడ,సెప్టెంబర్ 16

మంచిరేవుల హనుమాన్ ఆలయం, వినాయకుడి లడ్డూను వేలం పాటలో రూ.6 లక్షల 51వేలకు స్థానికులు కైవసం చేసుకున్నారు. – బండ్లగూడ

వాసవీ కాలనీ వాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోని గణనాథుడి లడ్డూను రూ.4.95 లక్షలకు దక్కించుకున్న తొడుపునూరి ప్రసన్న సతీశ్ బృందం. – ఆర్కేపురం

సైదాబాద్ ఎస్బీహెచ్ గడ్డి అన్నారం-2 కాలనీలోని గణనాథుని వద్దనున్న లడ్డూను శివ రామకృష్ణ రూ.4 లక్షల 44 వేల, 555లకు దక్కించుకున్నారు.– సైదాబాద్



వనస్థలిపురం గణేశ్ టెంపుల్ వినాయకుడి లడ్డూ రూ.4.10 లక్షలు పలికింది. వేలం పాటలో స్కై హోమ్స్ ఇన్‌ఫ్రా యాజమాన్యం వికాస్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, పృథ్వీలు లడ్డూను కొనుగోలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ గౌడ్, మిట్టా రామ్మోహన్, కృష్ణ మోహన్‌లు లడ్డూను కొనుగోలుదారుకు అందజేశారు. – వనస్థలిపురం

దుండిగల్ – మల్లంపేట్‌లోని శ్రీసాయి బాలాజీ రెసిడెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి లడ్డూ రూ.4 లక్షలకు ఊట్ల శ్రావణ్ రెడ్డి, హారిక దంపతులు, అబ్బడి రాజేందర్ రెడ్డి, సౌమ్యలత దంపతులు సంయుక్తంగా కైవసం చేసుకున్నారు. – దుండిగల్

అందరి చూపు బాలాపూర్ లడ్డూ పైనే..

సిటీబ్యూరో, సెప్టెంబర్ 16(నమస్తే తెలంగాణ): గణేష్ పండుగలో అత్యంత కీలకమైన ఘట్టం లడ్డూ వేలం. నవరాత్రుల పూజలు అందుకున్న గణేశుడి చేతి లడ్డూను దక్కించుకోవడానికి భక్తులు పోటీ పడుతుంటారు. వేలం పాటను అందరు ఉత్కంఠగా వీక్షిస్తుంటారు. ప్రతి ఏడాది జరిగే లడ్డూ వేలంలో లడ్డూ ఎంత ధరకు దక్కించుకున్నారో ఆసక్తికరంగా గమనిస్తుంటారు. అందులో భాగంగా ప్రతి ఏడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం ఆసక్తికరంగా సాగుతుంది. గత ఏడాది బాలాపూర్ లడ్డూ రికార్డు స్థాయిలో ఏకంగా రూ.27 లక్షలు పలికింది. ఈసారి ఎంత పలుకుతుందోనని భక్తులు చర్చించుకుంటున్నారు. 30 ఏండ్ల నుంచి లడ్డూ వేలం పాట ఇక్కడ రసవత్తరంగా సాగుతుండటం విశేషం. కాగా, ఇప్పటికే సొసైటీలు, కంపెనీలు తమ తమ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లోని లడ్డూలను లక్షలు వెచ్చించి దక్కించుకుంటున్నారు.

బాలాపూర్ గణనాథునికి భక్తుల తాకిడి

బడంగ్‌పేట, సెప్టెంబర్ 16: బాలాపూర్ గణనాథుని దర్శించుకోవడానికి సోమవారం చివరి రోజు కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. నగర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో బాలాపూర్‌కు తరలి వస్తున్నారు. రోజు దాదాపు 70 వేల మంది పై చిలుకు స్వామి వారిని దర్శించుకుంటున్నారని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్ళెం నిరంజన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, తదితరులు తెలిపారు. మంగళవారం ఉదయం 5.30 గంటలకు గణనాథునికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం, గ్రామ పుర వీధుల గుండా భక్తి భజన పాటలతో గణనాథుని శోభాయాత్ర కొనసాగుతుంది. గ్రామ ప్రధాన కూడలికి గణనాథుడు వచ్చిన తర్వాత 9.15 గంటలకు లడ్డూ వేలం పాట మొదలవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. బాలాపూర్ నుంచి శోభాయాత్రగా చంద్రాయాన్ గుట్ట, ఫలక్‌నుమా, షాలిబండ, చార్మినార్, అఫ్జల్‌గంజ్, మోజంజాహి మార్కెట్, నాంపల్లి మీదుగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. శోభాయాత్రకు సంబంధించిన ఏర్పాట్ల అధికారులు పూర్తి చేశారు.

ముస్లిం సోదరుడికి లక్ష్మీనగర్ లడ్డూ

- రూ.78 వేలకు లక్ష్మీనగర్ గణేశ్ లడ్డూ షేక్ జానీ బాషా సొంతం
- ఆర్థికంగా బలపడ్డాను.. అంతా గణనాథుని కృపే: షేక్ జానీ బాషా

మహేశ్వరం, సెప్టెంబర్ 16: దేవుడు ఎవరికైనా దేవుడే.., ఏ మత దేవుడైనా అందరికీ దేవుడేనని మహేశ్వరం – తుక్కుగూడ వాసియైన షేక్ జాని బాషా నిరూపించాడు. లక్ష్మీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూ వేలం పాటలో బాషా పాల్గొని లడ్డూను రూ.78 వేలకు దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలోనే మతసామరస్యానికి ప్రతీకగా, ప్రత్యేకంగా షేక్ బాషా నిలిచాడు. మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూ వేలం పాటను సోమవారం నిర్వహించారు. వేలం పాటలో ముస్లిం యువకుడు షేక్ జానీ బాషా పాల్గొన్నాడు. చివరకు లడ్డూ వేలంలో రూ.78 వేలకు దక్కించుకున్నాడు. గత సంవత్సరం పదివేలు పెట్టి విగ్రహాన్ని ఇప్పించారు. ఈ సంవత్సరం కూడా రూ.30లతో గణనాథుని విగ్రహం ఇప్పించి, దేవుడంటే.. అందరి వాడని నిరూపించి విగ్రహ దాతగా ప్రత్యేకంగా ముస్లిం యువకుడు షేక్ జానీ బాషా నిలిచారు. గణనాథునికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల తనకు అంతా మంచి జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులలో ఉన్న తనకు గణనాథునికి సేవించడంతో అంతా మంచి జరిగిందని ఆయన తెలిపారు. లడ్డూను దక్కించుకున్న షేక్ బాషాను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. బాషా లడ్డూను తీసుకొని తన ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. నిజామ్ మ్యాన్ పవర్ ఓనర్ చైర్మన్‌గా షేక్ జానీ బాషా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నవీన్, జగదీశ్, శ్రీనివాస్, సాయి, అశోక్, శేఖర్, బాలరాజు, శంకర్ రెడ్డి, అశోక్, బిక్షపతి, సురేశ్ పాల్గొన్నారు.

తుక్కుగూడ లక్ష్మీనగర్ గణనాథుని లడ్డూను ముస్లిం యువకుడు షేక్ జానీ బాషా రూ.78వేలకు దక్కించుకొని అడ్డూ ఎత్తుకున్న దృశ్యం

అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 16: అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సోమవారం మాట్లాడుతూ, నియోజక వర్గంలోని 105 రేషన్ షాపుల ద్వారా 76 వేల రేషన్ కార్డుదారులకు సేవలందిస్తున్నారని, ఈ మేరకు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే ఉత్తరం రాసినట్టు పేర్కొన్నారు. తలసేమియా, హెచ్ఐవీ, లెప్రసీ, కీమోథెరపీ, ఒంటరి మహిళలకు రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. సదరం సర్టిఫికెట్లు ఉన్న దివ్యాంగులకు నెలకు 35 కిలోల బియ్యం, ఇప్పటికే వినియోగంలో లేని రేషన్ కార్డులను పునరుద్ధరించాలని అన్నారు. ఎఫ్ఏసీ వార్షిక ఆదాయం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు ఆదాయ స్లాబు ఉన్న వారు రేషన్ కార్డు కోసం దాఖలు చేయడానికి అనుమతించాలని అన్నారు. రేషన్ డీలర్లకు కమిషన్ టన్నుకు రూ.3 వేలు ఇవ్వాలని, ఆటో, క్యాబ్ డ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులు, గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫోరమ్ వర్కర్లకు గతంలో తాము ఇస్తున్నట్లుగా, రేషన్ డీలర్లకు జీవిత, ప్రమాద బీమా పాలసీలు అమలు చేయాలన్నారు. అంత్యోదయ కార్డు సమస్యలు పరిష్కరించాలని, రేషన్ షాపుల సంఖ్యను పెంచాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ ప్రకారం, రేషన్ డీలర్లకు నెలకు రూ.5 వేలు, పెరిగిన మద్దతు కోసం గ్రామీణ రూ.15 వేలు, పట్టణ డీలర్లకు రూ.25 వేల ప్రతిపాదనను పరిశీలించాని ఎమ్మెల్యే మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

నిమజ్జనానికి పయనమై తరలివెళ్తున్న విఘ్ననాయకునికి చిన్నారుల వీడ్కోలు

లైఫ్ సైన్సెస్‌లో జీనోమ్ వ్యాలీ కొత్త శకానికి నాంది

- తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- ఐఎఫ్‌సీ-ఈడీజీఈ అడ్వాన్స్‌డ్ సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ 3జీవీని ప్రారంభం

శామీర్‌పేట, సెప్టెంబర్ 16: హైదరాబాద్ ఇంటర్నేషనల్ లైఫ్ సైన్సెస్ స్క్వేర్(హెచ్ఐఎల్ఎస్)తో లైఫ్ సైన్సెస్ ఏకో సిస్టమ్‌లో కొత్త శకానికి జీనోమ్ వ్యాలీ నాంది పలుకుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచంలోనే మొట్ట మొదటి ఐఎఫ్‌సీ–ఈడీజీఈ (లెక్స్‌లెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫీషియెన్స్) కలిగిన అధునాతన సర్టిఫైడ్ లైఫ్ సైన్సెస్ సదుపాయం ఆర్ఎక్స్ ప్రాపెల్లెంట్ యాజమాన్యంలో రూ.105 కోట్ల పెట్టుబడితో 3జీవీని, ఇంటర్‌నేషన్ లైఫ్ సైన్సెస్ స్క్వేర్(హెచ్ఐఎల్ఎస్) బ్లూప్రింట్, లోగోను తుర్కపల్లిలోని జీనోమ్ వ్యాలీలో సోమవారం ప్రారంభించారు. జీనోమ్ వ్యాలీ కనెక్ట్–2024 ఈవెంట్‌లో భాగమైన విజన్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు మంత్రి సెనోపోలిస్‌ను సందర్శించి 60 మంది పరిశ్రమల ప్రముఖులతో సమావేశంలో పాల్గొని భవిష్యత్తును రూపొందించడానికి ఆవిష్కరణ, అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశం యొక్క మొట్టమొదటి వ్యవస్థీకృత లైఫ్ సైన్సెస్ క్లస్టర్, లైఫ్ సైన్సెస్ పరిశోధన, అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా జీనోమ్ వ్యాలీ ఎదుగుతూనే ఉందన్నారు. ఇంటర్నేషనల్ ఫార్మా దిగ్గజాలతో లైఫ్ సైన్సెస్ రంగంలో ఆవిష్కరణ, ఆర్థిక వృద్ధికి ప్రపంచ కేంద్రంగా వ్యాలీ తన ఖ్యాతిని బలపరుస్తుందన్నారు. అత్యాధునిక సౌకర్యాలు కేవలం మౌలిక సదుపాయాలను నిర్మించడమే కాదు తెలంగాణ లైఫ్ సైన్సెల్‌లో అగ్రగామిగా నిలిచే భవిష్యత్తును సృష్టించడంతో పాటు ప్రఖ్యాత అంతర్జాతీయ కంపెనీల నుంచి కొత్త పెట్టుబడులను ఆకర్షిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎక్స్ ప్రాపెల్లెంట్ సీఓ మిలింద్ రవి, ప్రాపెల్లెంట్ మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ గోయల్, ప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీనోమ్ వ్యాలీలో నూతన ఆవిష్కరణలను ప్రారంభిస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు

నవరాత్రులు జన సేవలందుకున్న గణేశ్ మహరాజ్ గంగా జలంలోకి చేరుతున్న వేళ

జనం మధ్య నుంచి జలంలోకి వెళ్తున్న లంబోదరుడిని వీక్షిస్తున్న భక్తులు

రూ.10.50 లక్షలకు టీఎన్నార్ సులక్షణ లడ్డూ..

వనస్థలిపురం, సెప్టెంబర్ 16: హస్తినాపురం డివిజన్‌లోని టీఎన్ఆర్ సులక్షణ అపార్ట్‌మెంట్ వినాయకుడి లడ్డూ రూ.10.50 లక్షలు పలికింది. అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూకు సోమవారం వేలం పాట నిర్వహించారు. ఉత్కంఠగా సాగిన వేలం పాటలో పట్లోల్ల మాధవరెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు లడ్డూను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బి.గోపాల్, మంజులా రెడ్డి, కంచర్ల శివారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సురేశ్ రెడ్డి, వాసు, నాగరాజు పాల్గొన్నారు.

జింబాబ్వేలో రూ.10 లక్షలకు గణేశ్ లడ్డూను దక్కించుకున్న ఉప్పల్‌కు చెందిన శ్రావణ్ కుమార్ రెడ్డి. – ఉప్పల్



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, రాధానగర్ కాలనీలోని వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలం పాటలో కోట్ల పెంటారెడ్డి రూ.7 లక్షల 7వేలకు లడ్డూను దక్కించుకున్నారు. – బండ్లగూడ



ఉప్పల్‌లోని మార్కండేయనగర్ గణనాథుడి లడ్డూను రూ.5,31,000లకు జీవీఎన్ రావు దక్కించుకున్నారు. – కాప్రా

కూకట్‌పల్లి – అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీవివేకానందనగర్ ప్రధాన కూడలి వద్ద ఈ–టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో సిమ్మ షణ్ముఖ రావు, వాన వాసు రూ.4.66,116 లక్షలకు సొంతం చేసుకున్నారు.

గంగమ్మ ఒడికి గణపయ్య

తెప్ప సాయంతో నిమజ్జనానికి తరలింపు

జనరంజకంగా జలమాత ఒడికి..

నిమజ్జనానికి పయనమై కారులో వచ్చిన ఏకదంతుడు

నిమజ్జనోత్సవ వేళ ఓ ఔత్సాహికుని వేషధారణ

గాంధీ ఆస్పత్రి ముందు నుంచి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



గంగమ్మ ఒడికి చేరుతున్న బొజ్జ గణపయ్య